

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

24 అక్టోబర్,2024 గురువారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## ధాన్యం కొనుగోళ్లపై

# తుది నివేదిక రెడీ



- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఏర్పడిన మంత్రివర్గ ఉపసంఘం
- మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సులతో కూడిన తుది నివేదికను సీఎంకు అందజేత
- 26న మంత్రివర్గ సమావేశంలో ఆమోదానికి నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి-** ధాన్యం కొనుగోళ్లపై నివేదిక రెడీ, గురువారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అంద జేయనున్న మంత్రివర్గ ఉపసంఘం 26 న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఆమోదానికి నిర్ణయం కీలక నిర్ణయాలు తీసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లైస్ భవన్ లో ఉమ్మడి నిజామాబాద్ ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన ఉపసంఘం చపాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,విప్ లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్,పిసిసి అధ్యక్షుడు శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్న శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి,లక్ష్మీకాంత రావు, పౌర సరఫరాల శాఖా కార్యదర్శి మరియు కమిషనర్ డి.యస్ చౌహాన్ తదితరులు వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై తుది నివేదికను మంత్రివర్గ ఉప సంఘం సిద్ధం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫ రాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫారుసులతో కూడిన తుది నివేదికను గురువారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 26 జరుగు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదింప జేయనున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ ఎర్రమంజిల్ కాలనీలోని సివిల్ సప్లైస్ భవన్ లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులతో మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష సమావేశం ననిర్వహించారు. నీటిపారుదల పౌర సరఫరాల శాఖా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపసంఘం సభ్యులు రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు ఐటి,పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,విప్ లక్షన్ కుమార్, ప్రభుత్వ సలహాదారు లు మహమ్మద్ అలీ షబ్బీర్, పోచారం శ్రీనివాసరెడ్డి,శాసనమండలి సబ్యులు పిసిసి నేత మహేష్ కుమార్ గౌడ్ ,మరో శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్,శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి,లక్ష్మీ కాంతారావు, పౌర సరఫరాల కార్యదర్శి కమిషనర్ డి.యస్ చౌహాన్,డైరెక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివిధ అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫారసులతో కూడిన తుది నివేదికపై అక్టోబర్ 26న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఏర్పడిన మంత్రివర్గ ఉపసంఘం ధాన్యం కొనుగోలు పై బ్యాంకు గ్యారంటీ తో పాటు మిల్లింగ్ చార్జీలు పెంచడంవంటి అంశాలపై పలు సిఫార్సు లతో కూడిన నివేదికను రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. మధ్యాహ్న భోజన పథకం ఎండిఎంహాస్టల్స్, ఐసిడిఎస్ వంటి పథకాల కింద పంపిణీ చేయడానికి సంబంధించి సన్నబియ్యంపై (10% పగిలిన బియ్యం) ఉన్న ఖర్చులను పెంచడంతో పాటు వ్యవసాయ శాఖ పాత్ర, ఎస్ డబ్ల్యూసి ఏఎంసి గోదాముల్లో 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయడంతో పాటు ధాన్యం నిల్వఉంచే సమయంలో 'డ్రైయేజ్' నష్టంపై ఉపసంఘం అధ్యయనం చేసినట్లు ఆయన తెలిపారు. పలుమార్లు సమావేశం అయిన ఉపసంఘం స్టేక్‌హోల్డర్లతో అనేక సమావేశాలు నిర్వహించి, పకు సిఫారసులతో కూడిన నివేదికను రూపొందించిందన్నారు. బ్యాంకు గ్యారంటీ తో పాటు మిల్లింగ్ ఛార్జీలు పెంపుదల, నిజామాబాద్ జిల్లాలోని ధాన్యం నిల్వ సామర్థ్యంపై సమీక్షించారు. వివిధ జిల్లాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం 60.73 లక్షల ఎకరాల భూమిలో ధాన్యం సాగు చేయబడిందని 146.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన చెప్పారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో 30 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు దాంతం మరియు 50 లక్షల మెట్రిక్ టన్నులు సన్న రకం ధాన్యం సేకరించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ నుండి రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు మద్దతు ధర తో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ను అందజేయనున్నట్లు ఆయన పునరుద్ఘాటించారు. సన్న రకం ధాన్యం నిల్వలకు గాను ప్రత్యేకంగా గోదాముల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం అందిస్తున్న 500 రూపాయల బోనస్ ను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దే నేరుగా రైతుల ఖాతాల్లో పడే విదంగా ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌కి చెందిన ఈ-కుబేర్ ప్లాట్‌ఫారమ్ ద్వారా జమ చేసే ఏర్పాట్లు చేశామన్నారు.ధాన్యం కొనుగోళ్ళకు ప్రభుత్వం అందించే మద్దతు ధరతో పాటు అదనంగా చెల్లించే బోనస్ పై రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు గాను గోడపత్రికలు ముద్రించి రైతులకు చేరేవిదంగా చర్యలు తీసుకున్నామన్నారు. మొత్తం 7,248 పచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాంభించబోతున్నట్లు ఆయన తెలిపారు. అందులో 2,539 కేంద్రాలలో ఇప్పటికే కొనుగోళ్లు ప్రారంభమయ్యాయన్నారు. దాన్యంకొనుగోలు కేంద్రాలలో రవాణా మౌలిక సదుపాయాల ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు. తేమని కొలిచే పరికరాలు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, ధాన్యం శుభ్రం చేసే పరికరాలు, డ్రయర్లు,తాలును తొలగించే పరికరాలతో పాటుగా సన్నరకం ధాన్యాన్ని గుర్తించడానికి వీలుగా డయల్ కాలిపర్లు వంటి అవసరమైన మౌలిక వసతులను సనకూర్చుతున్నట్లు ఆయన తెలిపారు. అంతే గాకుండా ధాన్యం కొనుగోలుకు సరిపడా గన్నీ బ్యాగ్‌లు అందుబాటులో ఉంచామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు ఆశ్రయం వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ధాన్యం కొనుగోలుకై సరిపడా సిబ్బంది,ఎప్పటికప్పటికి కొనుగోలు ఎంట్రీకి గాను ట్యాబ్ లతో పాటు పుస్తకాలు మరియు హమాలీ సేవలను విరివిగా వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ఉండేందుకు గాను ఎప్పటికప్పుడు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆధ్వర్యంలో అధికారుల బృందాలు పర్యవేక్షిస్తుంటాయాన్నారు.

## ఫ్లైఓవర్ల నిర్మాణం

# వేగవంతం చేయాలి

- గ్రేటర్ కషనర్ ఇలంబర్తి ఆదేశాలు
- గచ్చిబౌలిలో పర్యటించిన ఉన్నతాధికారులు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 22:** జిహెచ్ఎంసి నూతన కమీషనర్ ఇలంబర్తి శేరిలింగంపల్లి జోన్‌లో తొలిసారిగా బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో నిర్మిస్తున్న శిల్పా లేఔట్ ఫ్లైఓవర్ ఫేజ్-2 పనులను హెచ్ఎండీఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ విభాగం సీఈ దేవానంద్, శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డిలతో కలిసి నూతన కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఓఆర్ఆర్ నుండి కొండాపూర్ వరకు కొనసాగుతున్న పనులను, తొలగించాల్సిన విద్యుత్ స్తంభాలు, విస్తరించాల్సిన రహదారులను చూశారు. అనంతరం కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. నిత్యం ట్రాఫిక్‌తో ఉండే కీలక రహదారిపై ఈ పనులు జరుగుతున్నందున జాప్యం చేయవద్దని, కాంట్రాక్టర్ త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేయాలని ఆదేశించారు. రహదారి విస్తరణకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, కేబుల్ల మార్పులో సంబంధిత శాఖ నుంచి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ర్యాంపు నిర్మాణం నిమిత్తం తాత్కాలిక రహదారి నిర్మాణానికి విద్యుత్ కేబుళ్ల మార్పుతో ముడిపడి ఉన్నందున అధికారులు పనులను వేగవంతం చేయాలని కమీషనర్ ఇలంబర్తి స్పష్టం చేశారు. పై వంతెన నిర్మాణ పనులను అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ పురోగతి సాధించేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. కూడళ్ల అభివృద్ధి సుందరీకరణ పనులతో పాటు సర్వీసు రహదారుల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని కమీషనర్ ఇలంబర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, జోన్ అధికారులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్లకు బీసీ కమిషన్ సూచనలు



**హైదరాబాద్, అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి-** బీసీ కమిషన్ ఈరోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ సమావేశాన్ని నిర్వహించి బహిరంగ విచారణ కోసం కమిషన్ యొక్క జిల్లాల పర్యటనలకు సంబంధించి సూచనలను జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల నిర్ణయానికి సంబంధించిన అభ్యర్థనలు, సూచనలు అభ్యంతరాలను వినడానికి బహిరంగ విచారణ నిర్వహణ కోసం కమిషన్ 17.న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. బహిరంగ విచారణలు 28.10.2024 నుండి 13.11.2024 వరకు పూర్వపు (10) జిల్లా ప్రధాన కేంద్రాలలో వేర్వేరు తేదీలలో నిర్వహించబడుతాయి. విచారణల గురించి విస్తృత ప్రచారం ఇవ్వాలని సజావుగా ఉద్దేశ్యం నెరవేరే విధంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కమిషన్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. బహిరంగ విచారణ వేదికల లభ్యత అనుకూలత గురించి కమిషన్ ఆరా తీసింది. ఇంకా, విచారణలను వ్యవస్థీకృత పద్ధతిలో నిర్వహించడానికి హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ డెస్క్, సెక్రటేరియల్ డెస్క్ మొదలైన వివిధ బృందాలను ఏర్పాటు చేయాలని కమిషన్ కలెక్టర్లకు సూచించింది. ఈ సమావేశంలో బీసీ కమిషన్ తరఫున ఛైర్మన్ శ్రీ. జి. నిరంజన్, సభ్యులు శ్రీ రాపోలు జయప్రకాష్, శ్రీ తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాల లక్ష్మీ రంగు, సభ్య కార్యదర్శి శ్రీమతి బి. బాల మాయ దేవి, ఐ ఏ ఎస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి భజన మండలి 46వ వార్షికోత్సవం

### ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న భజన మండలి సభ్యులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 23** పురపాలక కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో గల మార్కండేయ స్వామి భజన మండలి 48వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షుడు కొంగర బాల నరసింహ ఆధ్వర్యంలో స్వామివారి ప్రభాత సేవ, ధ్వజారోహణం, యజ్ఞం, తోపాటు స్వామివారి బిల్వార్చన, రుద్రాభిషేకం, స్వామివారి శతనామావళి పూజ, తో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సాయంత్రం వేళ స్వామి వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వామి దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, భజన మండలి ఉపాధ్యక్షులు కూరపాటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి చెరుపల్లి భాస్కర్, సహాయ కార్యదర్శి గుండు బాల నరసింహ, కోశాధికారి ఈ పూరి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు సంఘం చంద్రయ్య, రుద్ర శ్రీశైలం, రుద్రాచెన్నకేశవులు, ఈపూరి శ్రీనివాస్, రుద్ర పాండురంగ శాస్త్రి, భోగ నరసింహ, చిందం ఉప్పలయ్య, భోగ హరిశంకర్, ఈపూరి రాజు , భామండ్ల రాజు, బిల్లా రాము ,భోగ బాల నరసింహ, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు సరైన గిట్టుబాటు ధర

### తహసిల్దార్ ధారావత్ లాలు నాయక్

**పెన్ పహాడ్, అక్టోబర్ 23( నవభూమి)** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ దారావత్ లాలు నాయక్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన ఐకెపి కేంద్రాన్ని తహసిల్దార్ లాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ మెంబర్స్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సకాలంలో ధాన్యం కాంటాలు వేయడం. గన్ని బ్యాగుల కొరత రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి అనిల్ నాయక్, ఏపిఎం అజయ్ నాయక్, ఎంపీ ఓ సంజీవ, పంచాయతీ కార్యదర్శి అఖిల్, ఇన్చార్జి సిసి ఆశ,స్వరూప, సంఘ బంధం అధ్యక్షురాలు శైలజ,కార్యదర్శి చంద్రకళ, సభ్యులు లలిత, పేర్ల గీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## భూ వివాదంతో అన్నను

# హత్య చేయించిన తమ్ముడు

- తమ్ముడితో పాటు నల్గురు నిందితుల అరెస్టు
- డిఎస్పీ రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 23:–** మాడ్గులపల్లి మండలం నారాయణపురం గ్రామంలో కాకునూరి కొండయ్యను ఈ నెల 16న హత్య చేయించిన తమ్ముడు కాకునూరీ శ్రీను మరో నల్గురు నిందితులను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాడ్గులపల్లి మండలం నారాయణపురం చెందిన కాకునూరి నరసింహులుకు ముగ్గురు కుమారులు ఉన్నారు. కాకునూరి లింగయ్య, కాకునూరి కొండయ్య, కాకునూరి శ్రీనివాసులు ఉన్నారు. వీరిలో కాకునూరు లింగయ్య గత కొంతకాలం క్రితం మరణించారు. వీరికి తండ్రి ద్వారా సంక్రమించిన ఆరు ఎకరాల భూమిని పెద్ద అన్నయ్య చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులకు తెలియకుండా రెండో అన్నయ్య కొండయ్యకు సంబంధించిన భూమిని కూడా మొత్తంగా ఆరెకరాలను కాకునూరు శ్రీను తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఈ విషయం ఇటీవల కాలంలో బయటపడటంతో కాకునూరి కొండయ్య శ్రీనును భూమిని తిరిగి తన పేరున రిజిస్ట్రేషన్ చేయాలని పట్టుబట్టడమే కాకుండా పెద్ద మనుషుల్లో పంచాయతీ పెట్టారన్నారు. కాకునూరి శ్రీను పెద్ద అన్న లింగయ్యకు సంబంధించిన భూమి రెండు ఎకరాలు, రెండో అన్న కొండయ్యకు సంబంధించిన రెండు ఎకరాలు భూమిని తిరిగి ఇవ్వాలని మనసులో లేకపోవడంతో కొండయ్యపై కక్ష పెంచుకొని సుపారి మాట్లాడుకుని కిరాయి మనుషులు వేముల నాగరాజు, పందిరి లింగస్వామి లకు రూ.50,000లు చెల్లించి వారితో కలిసి ఈ నెల 16 మధ్యాహ్నం కొండయ్య ఇంట్లోకి చొరబడి ఆయనపై దాడి చేసి కత్తితో పొడిచి ఆయనని ఆటోలో చీరాల సురేష్, జిట్టబోయిన వెంకన్న సహాయంతో ఎత్తుకుపోతుండగా చుట్టుపక్కల వారు గమనించి వారిని అడ్డుకోవడంతో కొండయ్యను అక్కడ వదిలేసి పరారయ్యారన్నారు. చుట్టుపక్కల వారు కొండయ్యని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు పూర్తిస్థాయిలో విచారణ జరిపి కాకునూరి శ్రీను, సాముల నాగరాజు, పందిరి లింగుస్వామి, చీరాల సురేష్, జిట్టబోయిన వెంకన్నలను అరెస్ట్ చేసి విచారించి బుధవారం స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్టు తెలిపారు. సమావేశంలో మిర్యాలగూడ రూరల్ సీఐ కె.వీరబాబు, మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్యలు తెలిపారు



## టీజిఎస్పి పోలీసుల న్యాయమైన

# కోర్కెలు తీర్చాలి

- వాళ్ళను వేధించవద్దు
- మట్టిమనిషి పాండురంగారావు

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 23:–**పోలీస్ కుటుంబాల న్యాయమైన కోర్కెలను పోలీసు ఉన్నతాదికారులు ప్రభుత్వంతో చర్చి%శీ%చాలని తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండు రంగారావు కోరారు. బుధవారం సోషల్ మీడియాలో ప్రచారం చేస్తు ఆందోళన చేస్తున్న పోలీస్ కుటుంబాలను వే ధించవద్దన్నారు.ఆ పోలీసులను ఉద్యోగాలనుంచి తొలగించ వద్దన్నారు.తెలంగాణ ప్రత్యేక పోలీస్ బలగాల కుటుంబసభ్యులు చేస్తున్న ఆందోళన న్యాయమైందన్నారు.పౌర సమాజం వాళ్లకు మద్ధతు ఇవ్వాలన్నారు.పోలీసుల హక్కులకై వాళ్లకు వాళ్ళు పోరాడే పరిస్థితి లేదు ఆ కుటుంబసభ్యులు చేస్తున్న పోరాటానికి ప్రజలుగా మద్ధతు ఇవ్వాలన్నారు.పోలీసులు మిగతా ఉద్యోగుల్లాగానే అన్ని హక్కులు వున్నవాళ్లే. వాళ్లకు హక్కులతో పాటు బాధ్యతలు వున్నాయన్నారు. పోలీసులు రాజకీయ నాయకుల మాటలు విని ఎక్కువ సందర్భాల్లో ప్రజా కంటకులుగా మారుతున్నారన్నారు. లాకప్ డెత్ లు, తప్పుడు కేసులు, నిర్లక్ష్యం, ఆక్రమణదారులుకు, దూర్మార్గులకు రక్షణ కల్పించడం విచారణ పేరుతో హింసించడం, ఉద్యమాలను ప్రజాపోరాటాలను అణిచివేయడానికి లాఠీ ఛార్జ్ నుంచి అనేక అప్రజాస్వామిక విధానాలు బూటకపు ఎదురుకాల్పుల వరకు అనేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టి అధికార పక్షానికి వత్తాసు పలకడం వరకు అనేక చెడ్డపనులు చేస్తూ ప్రజలకు దూరమయ్యారన్నారు. అధికారం లో వున్నప్పుడు వాళ్ళను వాడుకుని ప్రతిపక్షంలోకి రాగానే పోలీసులను దూర్మార్గులుగా ప్రతిపక్షం వాళ్ళు విమార్శించడం పరిపాటన్నారు. అధికార పక్షంలోను వైరివర్గాలు పోలీసులపై పిర్యాదులు చేయడం సర్వసధారణమన్నారు. పోలీసులు ఇవ్వన్నీ అర్ధం చేసుకుని చట్టప్రకారం నడుచుకోవాలని, అధికార పక్షం మాటలు విని అన్యాయాలకు పాల్పడవద్దని, అలా పాల్పడ్డ వాళ్లకు ఏ పరిస్థితులు వస్తున్నాయో గమనించి పోలీసులు మారాలని అంతిమ%శీ%గా ప్రజల న్యాయమైన ఫిర్యాదులకు గౌరవం ఇవ్వాలని, చట్టాన్ని రాజ్యాంగాన్ని గౌరవించాలని కోరారు.ప్రత్యేక పోలీస్ విభాగల పోలీస్



కుటుంబాలు చేస్తున్న పోరాటాలను అర్ధం చేసుకుని పోలీస్ ఉన్నతాధికారులు ప్రభుత్వంతో మాట్లాడి వాళ్ల న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలన్నారు.రోజుకు 8 గంటలు పనిచేయించాలన్నారు.నెలకు నాలుగు రోజులు సెలవు దినాలు ఇతర సెలవులు ఇవ్వాలని,రాష్టంలో ఒకే పోలీస్ విధానం అమలు చేయాలన్నారు.

## మిర్యాలగూడలో 37 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకున్న పోలీసులు



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 23:-** మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు సుమారు 37 క్వింటాళ్ల (50కిలోల74 బస్తాల) పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారని టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున విలేఖరులకు బుధవారం తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగడ్డలోని భాగ్యనగర్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం సుమారు 12 గంటలకు పోలీస్ పెట్రోలింగ్ వాహనం పెట్రోలింగ్ చేస్తుండగా త్రిపురారం మండలం రూపులతండాకు చెందిన పాతులోత్ బాలు మోటారుసైకిల్ పై రెండు బస్తాల పిడిఎస్ బియ్యాన్ని తీసుకెళ్తున్నాడని పోలీసులు పట్టుకుని విచారించగా గత కొంత కాలం నుండి రామచంద్రగూడెంలో అతను ఒక రూంను అద్దెకు తీసుకొని చుట్టుపక్కల ప్రాంతాలైన బంగారిగడ్డ, రామచంద్రగూడెం, తాళ్లగడ్డ ప్రాంతంలో గల తెల్ల రేషన్ కార్డుదారుల వద్ద నుండి పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి సేకరించి, పీడీఎస్ బియ్యాన్ని తన మోటారు సైకిల్ పై తీసుకొని వెళ్లి గదిలో నిలువచేసి అక్కడ నుండి ఇతర ప్రాంతాలకు అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తూ అక్రమంగా డబ్బులూ సంపాదిస్తున్నడని తెలిపారూ. పిడిఎస్ బియ్యాన్ని మిర్యాలగూడ పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దర్ ఎస్కే జావేద్ సిబ్బందితో వచ్చి పంచనామ నిర్వహించి (74) బస్తాలను ఒక్కొకటి అందాజ 50 కేజీలు స్వాధీనాపర్చుకున్నారు. అతనిపై మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్య మృతి



**మిర్యాలగూడ అక్టోబర్ 23:-** మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామానికి చెందిన ప్రెస్ ఫోటోగ్రాఫర్ పొడిశెట్టి నాగయ్య (52) బుధవారం ఉదయం మరణించాడు. గతవారం కోదాడ జడ్చర్ల రహదారిపై జరిగిన ప్రమాదంలో గాయాల పాలైన నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి, అనంతరం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతూ మరణించారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి తీసుకువచ్చి మార్చురిలో ఉంచారు. రూరల్ పోలీస్ ఎస్ఐ లోకేష్ పంచనామా నిర్వహించి పోస్టు మార్టం కై ఆసుపత్రి వైద్యులకు అందించగా గురువారం ఉదయం నిర్వహిస్తామన్నారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులున్నారు. ఆయన మృతి పట్ల తెలంగాణ మట్టిమనిషి వెనెపల్లి పాండురంగారావు, జర్నలిస్టులు ఎండీ.అస్లం, ఖాజా నాజిమోద్దీన్, కె.నాగయ్య, ఎస్కే.అయూబ్, కె.హమీదుద్దిన్, నరేందర్రెడ్డి, వెంకన్న, మంద సైదులు, ఉప్పుతల్ల మహేష్, బాలాజీ, రామకృష్ణ, ఆర్.రమేష్, బి.మట్టయ్య, అశోక్, యాదగిరి, రంగ శ్రీను, కిషోర్, సుందర్, సురేష్, ఎ.రమేష్, బి.అశోక్, జడ్పిటీసి దోసపాటి శ్రీనివాస్, ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మర్రి ఇలియాస్, నాగేశ్వరరావు, గోపి, భాస్కర్ లున్నారు.

### రాజేంద్రనగర్‌లో వరిపై జరిగిన చర్చల్లో పాల్గొన్న

# మిర్యాలగూడ రైస్ మిల్లర్లు



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 23:-** హైదరాబాదులోని రాజేంద్రనగర్ ఐసిఏఆర్ - ఐఐఆర్ఆర్, ఇండస్ట్రీ మీట్ ఐసిఏఆర్ డైరెక్టర్. డాక్టర్ ఆర్ ఎం సుందరం. అఖిల భారత వ్యవసాయ శాస్త్రవేత్తలు, అతిథులు రైస్ మిల్లర్స్ సౌత్ ఇండియా అసోసియేషన్ అధ్యక్షులు తూడి దేవేందర్ రెడ్డి, తెలంగాణ అగ్రికల్చర్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి, తెలంగాణ రైస్ మిల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులు ఐసిఆర్ వారు నూతనంగా ప్రవేశపెట్టే వరి వంగడాలను, పొలాలను పరిశీలించారు. సౌత్ ఇండియా రైస్ మిల్ ఇండస్ట్రీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, మిల్లర్స్ సూచనలు చేస్తూ రాష్ట్రంలో పండించే వాటిలో 75శాతం సన్నధాన్యం ఉత్పత్తి అయ్యేవిధంగా ఏర్పాటు చేస్తూ విత్తనాభివృద్ధికి తోడ్పడుతూ తక్కువ కాలంలో ఉత్పత్తి అయ్యేవిధంగా దానిని రూపొందించి ఏ తెగుల్ల బారిన పడకుండా అధిక దిగుబడి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తే రాష్ట్రానికి కావలసిన బియ్యం మొత్తం సన్నవాటినే కోరుకునే అవకాశం కలదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంతో పాటు భారతదేశంలో సన్నబియ్యంని కోరుతున్నారు నాణ్యమైన బియ్యం అడుగుతున్నారు కొనుగోలు చేయుచున్నారు. దేశ విదేశాలలో కూడా మన సన్న బియ్యం చాలా డిమాండ్ ఉన్నదని ఉత్పత్తులను ఎక్కువ శాతం దిగుబడి వచ్చే సన్నారకాలకు సంబంధించిన సీడ్స్ ని ఏర్పాటు చేసే విధంగా చేయాలని దాని ద్వారా రైతుకు, వినియోగదారులకు కానీ అందుబాటులో అన్ని ఉండేవిధంగా ఉంటాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్నంలో ప్రోటీన్ లేదని షుగర్ వస్తుందని తగ్గించారు. దాన్ని తగ్గట్లుగా దానికి సరిపడ ప్రోటీన్లు వచ్చే విధంగా సైంటిస్టులు దాన్ని తయారు చేయించి అందరూ కనీసం ఒక పూటైనా కానీ తప్పనిసరిగా అన్నం తినే విధంగా చూడాలని సైంటిస్టులకు తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో వివిధ రకాల వరి సన్న రకాలు దొడ్డు రకాలు వ్యవసాయ పొలాలను పరిశీలించారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించినందుకు ఇండియన్ ఇనిస్ట్యూట్ రీసర్చ్ టెక్నాలజీ వారికి ధన్యవాదాలు తెలిపారూ. సౌత్ ఇండియా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు తూడి దేవేందర్ రెడ్డి, తెలంగాణ అగ్రికల్చర్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు. కర్నాటి రమేష్, రంగినేని నవీన్, జుగుల్ కిషోర్, అశోక్ మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ మంచికొండ నరసింహ, మిల్లర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కొలువుల గ్రంథాలయం

**సూర్యాపేట-నవభూమి:** సూర్యాపేట జిల్లాకేంద్ర గ్రంథాలయం కొలువులకు నిలయంగా మారింది. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండటంతో అభ్యర్థుల సన్నద్ధతకు ఉపయోగపడుతోంది. పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి అభ్యర్థులు వచ్చి చదువుకొని ఉద్యోగాలు సాధిస్తున్నారు. 400 మందికిపై సభ్యత్వాలు పొందగా.. రోజూ 300 పైగా యువకులు, విద్యార్థులు వస్తుంటారు. విశాలమైన గదులతోపాటు, అన్ని రకాల వసతులు, వివిధ దినపత్రికలను అధికారులు సమకూర్చుతున్నారు. ఈ గ్రంథాలయంలో 28 వేలకుపైగా పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ చదువుకున్న వారిలో చాలామంది పోలీసు, ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికవడం విశేషం. 24 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు సూర్యాపేట గ్రంథాలయానికి వచ్చి చదువుకున్న వారిలో ఇటీవల వెల్లడైన డీఎస్సీ ఫలితాల్లో 25 మంది ఉద్యోగాలు సాధించారు. కొంతమంది మహిళలకు వివాహాలు జరిగినా భర్తల ప్రోత్సాహంతో రోజూ వచ్చి చదువుకొని తమ కొలువు కలను నెరవేర్చుకున్నారు. రోజూ పది గంటలు చదివా వెన్నమల్ల విజయ్‌కుమార్, పీఈటీ, అంబేద్కర్‌నగర్, సూర్యాపేట మాది నిరుపేద కుటుంబం. పెయింటింగ్ పని చేస్తూ ప్రభుత్వ



పాఠశాలలో చదువుకున్నాను. మా నాన్న మరణంతో మా కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి చేరుకుంది. క్రీడలపై మక్కువతో బీపీఈడీ, ఎంపీఈడీ పూర్తి చేసి 2017లో డీఎస్సీ పరీక్ష రాశాను. కొన్ని మార్కుల తేడాతో ఉద్యోగం కోల్పోయాను. రోజూ పది గంటలు సూర్యాపేట గ్రంథాలయంలో చదువుకొని ఉద్యోగం సాధించాను. సూర్యాపేట మండలం సోలిపేట జిల్లా పరిషత్తు పాఠశాలలో విధుల్లో చేరాను. అక్క స్ఫూర్తితో ..తుమ్మల ఉష, ఎస్జీటీ, కలకోవ, మునగాల మండలం మా అక్క ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. ఆమె స్ఫూర్తితో ఎలాగైనా ఉపాధ్యాయ కొలువు సాధించాలనే పట్టుదలతో సూర్యాపేట గ్రంథాలయానికి వచ్చి చదువుకున్నా. ఇక్కడ మాకు కావాల్సిన పుస్తకాలు ఉన్నాయి. వాటిని రెండు నెలలుగా చదవడంతో ఉద్యోగం వచ్చేందుకు దోహదపడింది. కోదాడ మండలం గణపవరం ఎంపీపీఎస్ పాఠశాలలో విధుల్లో చేరాను. పోలీసు ఉద్యోగం వదులుకొని..జటంగి ఉపేందర్, ఎస్జీటీ, బొప్పారం, ఆత్మకూర్(ఎస్) ఉపాధ్యాయ ఉద్యోగమంటే ఎంతో మక్కువ. 2018లో పోలీస్ కానిస్టేబుల్ ప్రకటన వెలువడిన వెంటనే సూర్యాపేట గ్రంథాలయానికి వచ్చి చదువుకొని ఉద్యోగం సాధించాను. సెలవు పెట్టి గ్రంథాలయంలో డీఎస్సీకి సన్నద్ధమయ్యా. సొంతవి, గ్రంథాలయంలోని పుస్తకాలు చదివి ఉద్యోగం సాధించాను. శాలిగౌరారం మండలం కుంచెమర్తి పాఠశాలలో ఎస్జీటీగా విధుల్లో చేరాను.

# మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్



**మిర్యాలగూడ అక్టోబర్ 23:-** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులకు పోలీస్ స్టేషన్ సందర్శన అనంతరం వారికి పోలీసు వ్యవస్థ పనితీరు, విధులలో భాగంగా ఉపయోగించే ఆయుధాలు వాటి పనితీరు, డయల్ 100, షీ టీమ్స్, సైబర్ నేరాల గురించి వివరించి పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగర్జున, ఎస్ఐ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చే సీజన్‌లో మొక్కలు నాటేందుకు నర్సరీలు సిద్ధం చేయాలి

## ఎంపీడిఓ శర్మ



**మిర్యాలగూడ అక్టోబర్ 23:-** ప్రతి గ్రామ పంచాయతీల నర్సరీలో 2025 సంవత్సరంలో మొక్కలు నాటుటకు నర్సరీలో గత సంవత్సరంలో మిగిలిన మొక్కలను కన్వర్షన్ చేయుటకు, కొత్తగా మొక్కలు పెంచుటకు నర్సరీని క్లియర్ చేయుటకు ఎర్రమట్టి? నల్లమట్టి? ఒండ్రుమట్టి, ఎరువు స్థానికంగా దొరికే విత్తనాలు సేకరించుకోవాలని స్థానిక ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీకి బోర్డు, క్యాటిల్ ట్రాప్, ఫెన్సింగ్, నీటి వసతి, వాచర్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి పనికి వర్క్ సైట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో మురుగు కాలువల చివరన, పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, ఓహెచ్ఎస్ఆర్ నీటి ట్యాంకుల దగ్గర, పబ్లిక్ నల్లాలు, బోరింగుల దగ్గర కమ్యూనిటీ సోక్ పిట్స్ తవ్వించాలన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన ఆస్తులను సంరక్షించాలన్నారు. ఉపాధి హామీ గ్రామసభలలో గుర్తించిన కొత్త పనులకు అంచనాలు సిద్ధం చేయుటకు టెక్నికల్ అసిస్టెంట్లను కోరారు. సమావేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, టెక్నికల్ అసిస్టెంట్లు పురుషోత్తం, రాజేశ్వరి, రేణుక, శ్రీనివాస్, బాలు పాల్గొన్నారు.

# లెక్కల్లోనే వనం..!

**కోదాడ-నవభూమి:** మొక్కలు నాటే పథకాన్ని ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో నిర్వహిస్తోంది.వానాకాలం సీజన్ ముగిసే దశకు వచ్చినా క్షేత్రస్థాయిలో మొక్కలు నాటే ప్రక్రియ ఆశాజనకంగా లేదు. ప్రభుత్వం విధించిన లక్ష్యం ఎక్కడా నూరుశాతం పూర్తి కాలేదు. ప్రతి పురపాలికలో అధికారులు లక్ష్యాన్ని చేరుకోవడంలో విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి.క్షేత్రస్థాయిలో కానరాని పరిస్థితి..ప్రతి మున్సిపాలిటీలో ప్రభుత్వం విధించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటామని అధికారులు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మొక్కలు కనిపించని పరిస్థితి. అధికారులు చూపుతున్న లెక్కలకు, నాటిన మొక్కలకు పొంతనే లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తే అసలు విషయం బయటపడుతుందని పట్టణ వాసులు చెబుతున్నారు. మొక్కలు నర్సరీల నుంచి కొనుగోలు చేయకపోయినా చేసినట్లు, నాటకపోయినా నాటినట్లు బిల్లులు మంజూరు చేశారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. జిల్లాలోని పలు పురపాలికల్లో రహదారుల వెంబడి ఈ ఏడాది నూతనంగా నాటిన మొక్కలు చాలా వరకు కనిపించట్లేదు. అధికారులు మాత్రం 70 శాతం వరకు నాటినట్లు చెబుతున్నారు.త్వరలోనే లక్ష్యాన్ని పూర్తి చేస్తాం:సాయిలక్ష్మీ, డీఈ, కోదాడ పురపాలక ప్రస్తుతం పురపాలికలో మొక్కలు నాటే ప్రకియ కొనసాగుతోంది. ప్రభుత్వ లక్ష్యాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం. కొన్ని చోట్ల మొక్కలు నాటి ట్రీ గార్డులు కూడా ఏర్పాటు చేశాం. మొక్కలు నాటుతూనే అవి ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

## ఇంకా పొలాల్లోనే

# ఇసుక మేటలు

**హుజూర్‌నగర్-నవభూమి:** జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో సెప్టెంబరు 1న కురిసిన వర్షాలకు సుమారు 10 వేల ఎకరాలకు పైనే పొలాల్లో ఇసుకమేటలు వేశాయి. వరదనీటిలో పంటలు కొట్టుకుపోయాయి. ముఖ్యంగా నాగా ర్జునసాగర్ ఎడమకాల్వకు, చెరువులకు గండ్లు పడ్డాయి. ముఖ్యంగా నడిగూడెం మండలం కాగితరామచంద్రాపురం సమీపంలోని ఎడమ కాల్వ 132వ కిలోమీటర్ వద్ద భారీ గండిపడింది. దాంతో పాటు ఎడమకాల్వకు అనుసంధానమైన ముక్త్యాల బ్రాంచ్ కాల్వ 14.63వ కిలోమీటర్ వద్ద గండిపడి వందల ఎకరాల్లో పంటనష్టం జరిగింది. ఎంబీ కెనాల్ 22వ కిలోమీటర్ వద్ద ఆధునికీకరణ పనులు చేసిన చోట కోతకు గురికాగా 24వ కిలోమీటర్ వద్ద మరో గండిపడింది. 14.63 కిలోమీటర్ వద్ద పడిన గండితో కరక్కాయలగూడెం, మర్రిగూ డెం, బూరుగడ్డ, గోపాలపురం, లింగగిరి, శ్రీనివాసపురం, అమరవరం, యాతవాకిళ్ల ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో పంటనష్టం జరిగింది. నడిగూడెం మండలం కాగితరాంచంద్రాపురం వద్ద గండితో రత్నవరం, నడిగూడెం ప్రాం తాల్లో రెండు వేల ఎకరాలపైనే పంట నష్టం జరగ్గా అధికారులు మాత్రం 210ఎకరాలకు మాత్రమే పంట నష్టం జరిగినట్లు నివేదికలు అందించారని రైతులు వాపోతున్నారు.ఇదిలా ఉండగా కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు, కోదాడ మండలం తొగర్రాయి తదితర గ్రామాలతో పాటు హుజూర్‌నగర్ ప్రాంతంలోని గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాల్లో పంట నష్టం జరిగింది. హుజూర్‌నగర్ డివిజన్‌లో 13వేల ఎకరాల్లో వరదలతో పంట నష్టం వాటిల్లగా కేవలం 4,800 ఎకరాలకు మాత్రమే పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనాలు వేశారు. కాగా జిల్లాలో సుమారు 24వేల ఎకరాలపైన పంట నష్టం జరిగినట్లు రైతు సంఘాలు పేర్కొంటుండగా, 33 శాతానికి పైగా పంట నష్టం జరిగినట్లు అంచనావేసిన పంటలకు మాత్రమే నష్టపరిహారం అందించినట్లు తెలుస్తోంది. జిల్లాలో ఆరు లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా 9,800 ఎకరాల్లో వరద నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా 10,993 మంది రైతులకు సుమారు రూ.9.80 కోట్లు విడుదల చేసి రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేశారు.ఇసుక మేటలు వేసిన వారి సంగతి జిల్లాలోని వరదలతో పొలాలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు అందించి ఆదుకున్నారు. కాగా ఇసుక మేటలు వేసిన రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆ రైతులను కూడా ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం జిల్లాలో సుమారు 10వేల ఎకరాలలో వరద నష్టం జరిగింది. కాగా ఇసుక మేట వేసిన పంట పొలాలు ఈ ఏడాది మొత్తం పంట నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇసుక మేటలు వేసి పంట ఆనవాళ్లు లేకుండాపోయాయి. ముఖ్యంగా హుజూర్‌నగర్, కోదాడ డివిజన్లలోని అనేక గ్రామాలలో నేటికీ పంట పొలాలు ఇసుక మేటలతో దర్శనమిస్తున్నాయి. కాగా ఆ పంట పొలాలు బాగుచేయాలంటే ఎకరానికి రూ.30 నుంచి రూ.50వేల వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరద సహాయం కింద రూ.10వేలు ఇచ్చిన ప్రభుత్వం ఇసుక మేటలు తొలగించు కునేందుకు ప్రభుత్వం ఎలాంటి సహా యం ప్రకటించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు ఇప్పటికే ఖరీఫలో ఎకరానికి రూ.20వేల పైనే ఖర్చు చేసి సాగుచేశారు. అందులోనూ పంట మొత్తం వరదపాలు కాగా ఇసుక మేటలు ఆ రైతులకు తలకు మించిన భారంగా మారాయి. ఇసుక మేటలు తొలగించి పొలాల్లో మట్టిని తరలించి మడులు కట్టాలంటే కనీసం ఎకరానికి రూ.30వేల పైనే ఖర్చవుతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆ దిశగా రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ఒక్క కాగితరాంచంద్రాపురంలోనే నడిగూడెం మండలం కాగితరామచంద్రాపురం ఎడమ కాల్వ 132వ కిలోమీటర్ వద్ద గండి పడగా సుమారు 50 ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయి. కాగా ఇప్పుడు కాల్వ గండి పూడ్చిన అధికారులు పంట పొలాల్లో వేసిన ఇసుక మేటలకు నష్టపరిహారం అందించలేదు. దీంతో ఆ ప్రాంత రైతులు పొలాల్లోని ఇసుకను అవసరం ఉన్న వారికి విక్రయించుకునేందుకు అనుమతి ఇవ్వాలని వేడుకుంటున్నారు. ఈ విషయంపై ఇప్పటికే రెవెన్యూ అధికారులకు నడిగూడెం మండల రైతులు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని పేర్కొంటున్నారు. వరదలతో పంటలు కోల్పోయి, పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో వేసిన పంటలు చేతికి రాకపోవడంతో వరదనీటిలో చిక్కిన రైతులు తల్లడిల్లిపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పంట నష్టపోయి ఇసుక మేటలు వేసిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.రైతులను అన్నివిధాలా ఆదుకుంటాం జిల్లాలో ఇసుక మేట వేసిన రైతులకు నష్టపరిహారంపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. 10వేల మంది రైతులకు సుమారు రూ.10 కోట్లు ఎకరానికి రూ.10వేల చొప్పున పరిహారం అందజేశాం. రైతుల అకౌంట్లలో నిధులు జమచేశాం. ఇసుక మేట వేసిన రైతుల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.



# 12వ బెటాలియన్‌లో అసలేం జరుగుతోంది?

**నల్లగొండ):-నవభూమి:** జిల్లా కేంద్ర సమీపంలోని 12వ బెటాలియన్‌లో పోలీసుల కుటుంబ సభ్యు లు సమస్యల పరిష్కారం కోరుతూ పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం నాడు అనూహ్యంగా రోడ్డెక్కడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ప్రభుత్వంలోని అన్ని శాఖలకు చెందిన ఉద్యోగులు సమ్మెకు దిగే అవకాశం ఉన్నా, పోలీసశాఖలో మాత్రం ఆ అవకాశం ఉండదు. అయితే బెటాలియన్‌లో పనిచేస్తున్న పోలీసుల కుటుంబ సభ్యులు రో జులుగా ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రాస్తారో చేశారు.నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై 12వ బెటాలియన్ ఎదుట పోలీస్ కుటుంబ సభ్యులు ఈ నెల 21న ప్లకార్డులు పట్టి ధర్నా నిర్వహించారు. సెలవుల విధానాన్ని మార్చాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేయడంతో పాటు పలు సమస్యలపై నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రంలోనూ అదే తరహా వ్యవస్థను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా అమలులోకి వచ్చే రికార్డు పద్ధతిని ఉపసంహరించుకోవాలని, పనిభారాన్ని 8గంటలకు తగ్గించాలని కోరారు. బెటాలియన్ వ్యవస్థలోనూ ఐదేళ్ల వరకు ఒకే ప్రాంతంలో పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే ఇదే తరహా ఆందోళన మంగళవారం వరంగల్ జిల్లాలోని మామునూర్ 4వ బెటాలియన్ పోలీసు కుటుంబాలు సైతం నిర్వహించాయి. ఈ నేపథ్యంలో రిజర్వ్‌లో ఉన్న పోలీసు కుటుంబ సభ్యుల బాధను అర్థం చేసుకోవాలన్న డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది.అధికారుల ఆగ్రహం బెటాలియన్ కుటుంబ సభ్యులు ఆందోళన చేసిన నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆగ్రహంగా ఉన్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 12వ బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విచారణ నిర్వహిస్తున్నారు. ఆందోళన వెనక కొందరు కానిస్టేబుళ్లు ఉన్నారని భావిస్తూ, వారిపై శాఖాపర చర్యలు తీసుకునేందుకు ఉపక్రమిస్తున్నట్టు సమాచారం. ఆరుగురు కానిస్టేబుళ్లపై ఇప్పటికే చర్యలు తీసుకున్నట్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఇంకా విచారణ సాగుతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగితే కానిస్టేబుళ్లపై చర్యలు ఎలా తీసుకుంటున్నారనే ప్రశ్న వస్తోంది. బెటాలియన్‌లో పనిచేసే పోలీసులపై పనిభారం పెట్టడమేగాక, వారిని ఒత్తిడికి గురిచేసేలా చర్యలు తీసుకోవడం వల్ల కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు.ఇదిలా ఉంటే బెటాలియన్ ఎదుట జరిగిన ఆందోళన అనంతరం, విచారణ వ్యవహారంపై అధికారులు గోప్యత పాటించడం గమనార్హం.

# పులిచర్ల లక్ష్మయ్య భౌతికాయానికి నివాళులు అర్పించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు





**నవభూమి , అక్టోబర్ 23,సూర్యాపేట జిల్లా:** జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో అర్వపల్లి గ్రామం లో మాజీ ఉప సర్పంచ్ పులిచర్ల ప్రభాకర్ తండ్రి పూలిచర్ల లక్ష్మయ్య మరణించగా వారి బౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అనంతరం లక్ష్మయ్య అంతక్రియలు గ్రామస్తులు, బంధువులు ఆత్మీయుల మధ్య ఘనంగా నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు

# ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**మిర్యాలగూడ-నవభూమి:** సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి గౌతంరెడ్డి మిర్యాలగూడఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కార్మిక సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి కోరారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు మారిన సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేసి ఈ కుబేర వ్యవస్థను రద్దు చేయాలని ఖజానా శాఖ ద్వారా బిల్లులను తెలియజేసి పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు. ధరల పెరుగుదల ప్రకారం 51 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని రెండో వేతన సంఘం సిఫారసుల నివేదికను తెప్పించుకొని అమలు చేయాలన్నారు. అందరికీ ఈహెచ్ఎస్ అమలు చేయాలని సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. జీవో 317 ను సమీక్షించి బాధితుల ఫిర్యాదుల అన్నింటిని పరిష్కరించాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనిస వేతనాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా నాయకులు చల్లా చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పల్లా బిక్షం, కృష్ణయ్య, తక్కెల్లంపల్లి యేసు పాల్గొన్నారు.





# ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలి




**భువనగిరి:-నవభూమి:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి విద్యారంగానికి రాష్ట్రబడ్జెట్లో 20% నిధులు కేటాయించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం.సోమయ్య డిమాండ్ చేశారు.తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిపాదించిన సమీకృత గురుకులాలు, స్కిల్ యూనివర్సిటీ, క్రీడా యూనివర్సిటీలతో గ్రామీణ ప్రభుత్వ పాఠశాలను నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డీటీహెచ్ జిల్లా అధ్యక్షుడు ఎం.సత్తయ్య, టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.భాస్కర్, తెదేపా టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, సీనియర్ జర్నలిస్ట్ మల్లారెడ్డి, అడ్వకేట్ జటా భాస్కర్ రెడ్డి, జర్నలిస్ట్ షేక్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అధికారులొచ్చేశారు

**సూర్యాపేట -నవభూమి:** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర పురపాలక శాఖ చర్యలు తీసుకుంటోంది.వేలల్లో దరఖాస్తులు రావడం, తక్కువ మంది సిబ్బంది ఉండటంతో పరిష్కారానికి కొంత ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఉన్నతాధికారులకు విన్నవించగా.. రాష్ట్ర పురపాలక శాఖ క్షేత్రస్థాయిలో వార్డు అధికారులను నియమించాలని ఆదేశాలు జారీచేసింది. వార్డు అధికారుల నియామకంతో దరఖాస్తుల పరిష్కారం వేగంగా సాగుతోంది.19 పురపాలికల్లో 175 మంది ఉమ్మడి నల్గొండ జిల్లాలో 19 పురపాలికలు ఉండగా.. 1,93,773 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయి. 2020లో దరఖాస్తులు చేసుకున్నారు. అవి పురపాలిక పరిధిలోని పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల లాగిన్లో ఉంటాయి. ఎల్ఆర్ఎస్-2020 యాప్ ద్వారా వీరు తొలిదశలో క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేయాల్సి ఉంటుంది. రెండు, మూడు దశల్లో అధికారుల పరిశీలన కార్యాలయాల్లోనే సాగుతుంది. వేలల్లో దరఖాస్తులు ఉండటం, పైగా అర్జీ పెట్టుకున్న వారి చిరునామాలు గుర్తించటం, స్థలాల హద్దులు నిర్ధారించడంలో ఇబ్బందులున్నాయి. ఈ క్రమంలో పరిశీలన ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. కేవలం మూడు బృందాలు పని చేస్తుండటంతో దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోవటం లేదు. పురపాలక శాఖ వార్డు అధికారులను నియమించాలని సూచించడంతో పుర అధికారులు ఆ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. మూడు జిల్లాల్లో 175 మంది వార్డు అధికారులను నియమించారు. వీరు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిశీలన చేస్తున్నారు.ఒక్కొక్కరికి 1100 దరఖాస్తులు పురపాలికలో ఒక్క ఎల్ఆర్ఎస్ దరఖాస్తు కూడా పెండింగ్లో ఉంచకుండా పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు వార్డు అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఒక్కో అధికారికి 1100 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. ఈ ప్రక్రియలో పట్టణ పేదరిక నిర్మూలన, మున్సిపల్ వైద్యారోగ్య విభాగాల సిబ్బందిని భాగస్వాములను చేశారు. ఈ మేరకు తనిఖీ బృందాలు పెరగడంతో లక్ష్యం పూర్తయ్యే అవకాశం ఉందని పుర అధికారులు చెబుతున్నారు.



# ప్రీతమ్..ఆలోచనలు అద్భుతం



**నిడమనూరు, -నవభూమి:** రానున్న రోజుల్లో ప్రపంచం మొత్తం కృత్రిమమేధ(ఏఐ)పై ఆధారపడటంతో పాటు ఏఐను చాలా చోట్ల వినియోగిస్తున్నారని..అందుకు తగ్గట్లు నూతన ఔత్సాహికులకు ప్రభుత్వం అండగా ఉంటే నూతన ఆవిష్కరణలు చేయడానికి వీలవుతుందని అంటున్నాడు నిడమనూరు మండలం తుమ్మడం గ్రామానికి చెందిన పొదిళ్ల ప్రీతమ్కుమార్. పాఠశాలల్లో చదువుకునేటప్పుడే రాష్ట్ర, జాతీయస్థాయిలో నిర్వహించే విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొని వివిధ అంశాలపై.. నూతన ఆవిష్కరణలతో మొదటిస్థానం సంపాదించి అమెరికా, సింగపూర్లలో నిర్వహించే అంతర్జాతీయ పోటీలకు భారత్ తరఫున ఎంపికయ్యాడు.మూడు సార్లు అంతర్జాతీయ పోటీలకు..గ్రామానికి చెందిన న్యాయవాది పొదిళ్ల శ్రీనివాస్, అనిత దంపతుల కుమారుడు పొదిళ్ల ప్రీతమ్కుమార్ త్రిపురారంలోని ఆల్ఫా పాఠశాలలో ప్రాథమిక విద్య పూర్తిచేశాడు. 2016 ఐఐటీ దిల్లీ క్యాంపస్లో రోబోట్రస్ట్ సంస్థ పాఠశాల విద్యార్థులకు రోబోటిక్స్ ఉపయోగించుకునే అంశంపై విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఇందులో వివిధ రాష్ట్రాల నుంచి పోటీపడిన ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థుల కంటే ప్రీతమ్కుమార్ ఉత్తమ ప్రదర్శన కనబరిచి 'వాటర్రాకెట్' అంశంపై జాతీయ స్థాయి మొదటి బహుమతి సాధించి.. ఆ సంస్థ సింగపూర్లో నిర్వహించే పోటీలకు భారత్ తరఫున ఎంపికయ్యాడు. అప్పుడు ప్రీతమ్ మూడో తరగతి చదువుతున్నాడు. ఆర్థిక కారణాలతో ఆ సమయంలో అక్కడికి వెళ్లలేకపోయాడు.2017లో ఐఐటీ హైదరాబాద్లో నావోటెక్ సంస్థ ఏర్పాటు చేసిన పోటీల్లో స్వచ్ఛభారత్ అంశాన్ని ఎంచుకుని 'చెత్తను శుభ్రపరిచే రోబో'ను తయారుచేసి జాతీయ స్థాయిలో మొదటి స్థానం సంపాదించి అంతర్జాతీయస్థాయి పోటీలకు అమెరికాకు ఎంపికయ్యాడు. 2019లో ఆరో తరగతిలో పుణెలో నిర్వహించిన మరో విజ్ఞాన ప్రదర్శనలో 'అగ్నిప్రమాదాలను పసిగట్టే సెన్సార్బోట్'ను తయారుచేసి మరోసారి అమెరికాకు వెళ్లేందుకు ఎంపికయ్యాడు. ఈ రెండు సార్లు ఆర్థిక కారణాలతో పోటీలకు హాజరుకాలేకపోయాడు.ఇప్పటి వరకు పదికి పైగా రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని అన్నింట్లో మొదటి బహుమతులతో పాటు 20 వరకు ప్రశంసాపత్రాలు, 15 వరకు బంగారు, వెండి పతకాలు, జ్ఞాపికలను కైవసం చేసుకున్నాడు.'నాకు బలమైన ఆర్థిక వనరులు లేక గతంలో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనలేకపోయాను, ప్రభుత్వం తోడ్పాటు అందిస్తే సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలనే లక్ష్యంతో ఉన్నాను. ప్రస్తుతం హైదరాబాద్లోని గోకరాజుగంగరాజు కళాశాలలో సీఎస్ఈ విభాగంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్నానని' ప్రీతమ్ తెలిపాడు.

# పెంచితే.. మంచిదే

**మిర్యాలగూడ, -నవభూమి:** నిరుపేద విద్యార్థులకు పోషకాహారం, ఉచిత విద్యను అందించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన సంక్షేమ హాస్టళ్లకు మెస్ ఛార్జీలు పెంచాలంటూ ఉన్నతాధికారుల కమిటీ ప్రభుత్వానికి నివేదించగా..15 ఏళ్ల నుంచి విద్యార్థుల ఎదురు చూపులకు మోక్షం కలుగనుంది. ఈ నెల 21న ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు ప్రస్తుతం ఉన్న ఛార్జీలకు అదనంగా 40 శాతం పెంచాల్సిన అవసరం ఉందంటూ ఉన్నతాధికారుల కమిటీ నివేదించింది.

దీంతో సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు ఎంతో ఆశగా ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచితే పోషకాహారం అందించవచ్చని విద్యార్థి సంఘాలు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు.గురుకుల పాఠశాలల్లో ఒక్కో పాఠశాలలో 540 మంది విద్యార్థులు చదువుతుండగా, కళాశాల ఉన్న గురుకులాల్లో 640 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 32 వేల మంది విద్యార్థులకు మెస్ ఛార్జీల పెంపుతో ప్రయోజనం చేకూరనుంది.పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలి..కమ్మంపాటి శంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మార్కెట్లో వస్తుసామగ్రి ధరలు 15 ఏళ్ల క్రితం కంటే పదిరెట్లు పెరిగాయి.

దీనికి అనుగుణంగా పాఠశాల విద్యార్థులకు రూ.2వేలు, కళాశాల విద్యార్థులకు రూ.3వేలు పెంచాలి, కాస్మెటిక్ ఛార్జీలు విద్యార్థినులకు రూ.500, విద్యార్థులకు కనీసం రూ.300 ఇవ్వాలి.